# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయలగ వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 22 | 26.09.2025 | శుక్రవారం | పేజీలు : 02


# పాలకుర్తి రైతుల పంటలను రక్షించాలి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి భేటీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో వర్షపాతం ఉన్నప్పటికీ.. చెక్‌డ్యామ్‌లు నిండకపోవడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సాగునీటి కొరత కారణంగా పంటలు ఎండిపోతున్నాయన్నారు. రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కొడకండ్ల మండలంలోని హట్యా తండాలోని కాకతీయ కెనాల్ వద్ద స్లూయిస్ గేట్ ఏర్పాటు చేసి నీటిని మళ్లించాలని మంత్రినీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోరారు. పోచారం, బొమ్మకల్, కర్కాల, చికటాయపాలెం గ్రామాల్లో ఉన్న చెక్‌డ్యామ్‌లు



నిండిపోతాయని, ఫలితంగా రైతుల పంటలు రక్షించబడతాయని ఎమ్మెల్యే వివరించారు.



# చోరీలకు అడ్డుకట్ట వేయాలి

■ **వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకొనేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, వారిని అరెస్ట్ చేసి నిందితుల నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నప్పుడే ప్రజలకు పోలీసుల పట్ల నమ్మకం, గౌరవం పెరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ విశ్వవిద్యాలయ సమావేశ ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన చోరీలపై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌లోని సిబ్బంది రోటేషన్ పద్ధతిలో విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్లలో ఆహ్లాదకరమైన వాతవరణం కోసం మొక్కల పెంపకంతో పాటు స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రంగా వుంచాలన్నారు. వారంలో ఒక రోజు శ్రమదానం చేయాల్సి వుంటుందని సిపి పోలీస్ అధికారులకు సూచించారు. ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్‌కుమార్, వరంగల్ , జనగాం ఏఎస్పీలు శుభం, చేతన్‌నితిన్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్‌రావు, బాలస్వామి, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.



# ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ ఇంజినీర్

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** హనుమకొండలో ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ విభాగంలో ఏసీబీ అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. కొడకండ్లలో స్కూల్ భవనం బిల్లుల మంజూరు కోసం రూ.18 వేలు లంచం అడిగిన అసిస్టెంట్ ఇంజనీర్ రమేశ్‌ను పట్టుకున్నారు. రూ.8 వేలు తీసుకుంటూ ఏసీబికి చిక్కారు. గతంలో రూ.10 వేలు తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం జనగామ డీఈవో ఆఫీస్‌లో రమేష్ విధులు నిర్వహిస్తున్నారు.

# మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మస్థైర్యం

■ **సోమేశ్వరాలయంలో నటుడు సుమన్ పూజలు**




**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** మార్షల్ ఆర్ట్స్ తోనే ఆత్మస్థైర్యం పెంపొందుతుందని ప్రముఖ సినీ నటుడు సుమన్ అన్నారు. గురువారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బషారత్ ఫంక్షన్ హాల్లో వరంగల్ కు చెందిన గురు ఫోటో ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ తరగతులకు హాజరై మాట్లాడారు. కరాటేలో ప్రతిభ చూపిన వారికి ప్రశంషాపత్రాలు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. సుమన్ మాట్లాడుతూ.. సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టి 48 ఏళ్ళు పూర్తయిందన్నారు. జీవితంలో ఎన్నో ఒడిదుడుగులు ఎదుర్కొన్నానని, తాను నేర్చుకున్న మార్షల్ ఆర్ట్స్ తనలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించిందన్నారు. ఇప్పటివరకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు భాషల్లో 800 చిత్రాలలో నటించానన్నారు. తెలుగులో 100 సినిమాల్లో హీరోగా నటించాను అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘత్యాలను ఎదురుకోవడానికి ఆడ, మగా తేడా లేకుండా అందరూ కరాటేలో శిక్షణ నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆడపిల్లలకు శిక్షణ ఇప్పించడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలన్నారు. వరంగల్ కు చెందిన కరాటే మాస్టర్ యాకూబ్ మృతి చెందిన సంఘటన బాధాకరమన్నారు. అంతకుముందు సోమేశ్వరాలయంలో సుమన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇండియా గ్రాండ్ మాస్టర్ హాసన్, తెలంగాణ అధ్యక్షుడు చంద్రశేఖర్, మాస్టర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ‘పేదల జీవితాల్లో వెలుగులు’



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో నెక్స్ట్ జన్ జీఎస్టీ ప్రచార అభియాన్ పాలకుర్తి నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్ సభాధ్యక్షత వహించగా.. జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీలో సమూల మార్పులు తెచ్చి పన్ను స్లాబ్స్ తగ్గించి పేదలు, మధ్యతరగతి, రైతులు, విద్యార్థులు అందరికీ ఉపయోగకరంగా ఉండే విధంగా సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. దసరా, దీపావళి పండగల నేపథ్యంలో కానుకగా మోడీ సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారని, దేశ స్వాతంత్ర్యం నుంచి ఇప్పటివరకూ 90శాతం ప్రజలు ఉపయోగించే వస్తువులపై పన్నులను తగ్గించడం ఇదే తొలిసారి అని తెలిపారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, జిల్లా నాయకులు వడ్లకొండ రవి, శ్రీనివాస్ నాయక్, ముంజాల శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్, పైండ్ల రాజేష్, గట్టు రాంబాబు, భాస్కరా చారి, బస్వ భాస్కర్, నర్సింహా చారి, దేవరాజు, సోమేశ్వర్, ఈర్ల రాజు, లకావత్ రవి, గోనే అమరేందర్, గణేష్, నవీన్, సందీప్, శ్రీనాథ్, బెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## నిజాయితీగా పని చేయాలి : సీపీ

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీధర్ రావు.. గురువారం సిపి క్యాంప్ కార్యాలయం లో పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. సిపి మాట్లాడుతూ.. ప్రజలకు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్లుగా పని చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని నూతన ఇన్స్ స్పెక్టర్ కు తెలియజేశారు. అంకితభావంతో సేవలు అందించాలని సూచించారు.

## ఉపాధి హామీ పథకంలో ఈకేవైసీ చేసుకోవాలి

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** కొడకండ్ల మండల కేంద్రంలోని కడుగుటతండాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి ఒక్క కూలి ఈ కే వై సీ చేసుకోవాలని ఏపీఓ నరిగ కుమారస్వామి కోరారు. మండలంలో కూలీల సంఖ్య 9764,, ఉన్నారని, ఇప్పటివరకు 2730 మంది ఈకేవైసీ నమోదు చేసుకున్నారని తెలిపారు. అన్ని గ్రామాలలో కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఈకేవైసీ చేయడం జరుగుతుందని తప్పని సరిగా నమోదు చేసుకోవాలని కోరారు.కడగుట్ట తండాలో ఈకెవైసి చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చెరిపెల్లి జ్యోతి ఉపాధి కూలీలు పాల్గొన్నారు.





## దుర్గామాత సన్నిధిలో చండీహోమం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మండల కేంద్రంలోని శాంతినగర్, క్రాంతి యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గామాత అమ్మవారి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం అర్చకులు గంగు రఘు శర్మ ఆధ్వర్యంలో మహాచండీ హోమం నిర్వహించారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ చండీ హోమంలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. నైవేద్యాలు సమర్పించి.. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారు ఖాత్యాయని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ సభ్యులు బండి యాకన్న, బండి కిరణ్, బొద్దున సందీప్, పెనుగొండ సోమేశ్వర్, చిట్యాల మధు, చిట్యాల రాకేష్, పెండ్లి శోభన్ బాబు. తదితరులున్నారు.

## స్థానిక ఎన్నికల అధికారులకు శిక్షణ తరగతులు




**పాలకుర్తి వాణి, వరంగల్ :** కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధులను నిర్వర్తించనున్న రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు, జిల్లా శిక్షణ నోడల్ అధికారి ఆధ్వర్యంలో గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలని హితవు పలికారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పని చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించిన వాటిని పూర్తిగా పరిశీలించి, ఆమోదించినవి, తిరస్కరించినవి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా ప్రకటించాలని సూచించారు. సమయపాలన కచ్చితంగా పాటించాలన్నారు. జడ్పీ సీఈఓ రామిరెడ్డి, డిప్యూటీ సీఈఓ, జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## సేవాసమితి ఆధ్వర్యంలో మహా కుంకుమార్చన

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** పాలకుర్తిలోని పోచమ్మ కాలనీ వద్ద శ్రీ రాజదుర్గ భవాని సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ జోగిని భవాని మాత చౌదరి నేతృత్వంలో పోచమ్మ కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి అతి ప్రీతికరమైన మహా కుంకుమార్చన కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆడపడుచులు మహిళలు భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి సేవలో తరించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి దర్శన భాగ్యంతో పునీతులయ్యారు. గుడివాడ చౌరస్తాలోని కమిటీ అధ్యక్షుడు చారగుండ్ల శివ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు.

## పత్తి రైతులను ఆదుకోవాలి

**పాలకుర్తి వాణి, వరంగల్ :** సీసీఐకి రైతులు పత్తి పంట అమ్మే విషయంలో పరిమితులు విధించడాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్య రాణిని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సోమిడి శ్రీనివాస్, సోమ రామమూర్తి మాట్లాడుతూ...ఇప్పటికే విదేశీ నుండి దిగుమతి చేసుకునే దూదిపై 11శాతం సుంకాన్ని ఎత్తివేయడం రైతులకు శాపంగా మారిందని, పత్తి క్వింటాకు 12 వేల రూపాయల మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పత్తి తేమ శాతాన్ని 12 శాతం నుండి 16 శాతానికి పెంచి పంట కొనుగోలు చేయాలని, రైతులు పత్తిని అమ్మే సమయంలో స్లాట్ బుకింగ్ అనే విషయాన్ని తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, కోశాధికారి చెర్ల రవీందర్, జెండా అంబయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341